## క్లుప్తంగా

### ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**బొమ్మలరామారం :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ సూచించారు. మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని మల్యాల గ్రామంలో బీబీనగర్ ఏయిమ్స్ ఆస్పత్రి సిబ్బందికి వైద్య, విద్య శిక్షణ కోసం నిర్మించనున్న భవన సముదాయల కోసం కేటాయించిన భూమిని ఆర్డీఓ అమరేందర్ గురువారం పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి ఉన్నారు.

### కిలోన్నర వెండి 'నాగశేషం' బహూకరణ

**మోత్కూరు :** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన వ్యాపారవేత్త మిట్టపల్లి నగేష్–నర్మద దంపతులు గురువారం పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి కిలోన్నర వెండి నాగశేషం బహూకరించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, మిట్టపల్లి నిఖిల్, అభిలాష, బయ్యని రాజు, బీసు యాదగిరి, కోమటి మత్స్యగిరి, మర్రి ఆనందం, ఆలయ అర్చకులు మోత్కూరు రామలింగం శర్మ తదితరులు పాల్గొన్నారు.

### పనులు పూర్తి చేయాలి

**యాదగిరిగుట్ట రూరల్:** ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జెడ్పీ సీఈఓ ఎన్. శోభారాణి అన్నారు. గురువారం మండలంలోని యాదగిరిగుట్ట, పెద్దకందుకూరులోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె. నవీన్ కుమార్, పూర్ణ చందర్ రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ ఎస్డీ నిరంజన్, అమ్మ ఆదర్శ పాఠశాలల ఏఈ కె. ధనలక్ష్మి, ఎంపీఓ పద్మావతి పరిశీలించారు. పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు.

### రైతులను మోసం చేసిన కాంగ్రెస్

**భూదాన్‌పోచంపల్లి :** ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం పిలాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ ప్రజలకు అమలుకానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కూతాడి సురేశ్, భవానీ, చంద్రశేఖర్‌రెడ్డి, ప్యాట చంద్రశేఖర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### చాడలో బయటపడిన 'శకల శాసనం'


శకల శాసనం

**మోటకొండూర్:** మండలంలోని చాడ గ్రామంలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో మార్చి 15వ తేదీ నుంచి తవ్వకాలు నిర్వహిస్తున్నారు. గురువారం గ్రామానికి చెందిన పెలిమెలి స్వామి, భూమయ్యలకు వ్యవసాయ పొలంలో తవ్వకాలు జరపగా తవ్వకాల్లో స్లాబ్‌పై చెక్కి ఉన్న శకల శాసనం బయటపడింది. ఇది ప్రాకృత భాషలో 2వ శతాబ్దపు సీఈ నాటి బ్రాహ్మీ అక్షరాలలో రాయబడిందిగా గుర్తించారు. తవ్వకాలలోపురావస్తు శాఖ డైరెక్టర్ భారత హోళీకేరీ, ఆర్కియాలజి డిపార్ట్‌మెంట్ బృందం ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్‌లు నాగరాజు, పద్మనాథం, సైట్ సూపర్‌వైజర్ భానుమూర్తి పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రం పరిశీలన

**ఆత్మకూరు(ఎం):** ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి రాజారామ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్డీ నిరంజన్, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ రమేష్, ఐకేపీ ఏపీఎం పక్కీరయ్య పాల్గొన్నారు.

### చట్టాల అమలులో విఫలం

**భువనగిరిటౌన్:** వికలాంగుల చట్టాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి అడివయ్య అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జూలై 30,31 తేదీల్లో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, కో కన్వీనర్ కొండాపురం మనోహర, మధిర పద్మ, శ్యాంసుందర్, బలరాంపార్వతి, స్వామి, సంజీవ శంకర్, పిట్ట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# బస్సులు రాక అవస్థలు

- భువనగిరి బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు బస్సుల కొరత
- చీకటిపడితే పట్టణంలోకి రాకుండా బైపాస్ మీదుగా వెళ్తున్న బస్సులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- హైదరాబాద్‌కు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్


బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు


బస్సు ఎక్కేందుకు క్యూ కట్టిన ప్రయాణికులు

**భువనగిరి :** భువనగిరి బస్టాండ్‌లో బస్సుల కొరతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయిదంటే చాలు బస్టాండంతా ప్రయాణికులతో కిక్కిరిసిపోతోంది. రాత్రి 7 గంటల నుంచి 10.30 గంటల వరకు హైదరాబాద్ ప్లాట్ ఫాం ప్రయాణికులతో నిండిపోతోంది. వేసవి సెలవులు దగ్గర పడుతుండడంతో జిల్లాలోని యాదాద్రి, స్వర్ణగిరికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. యాదాద్రి నుంచి వచ్చిన భక్తులు స్వర్ణగిరి దేవాలయంలో రాత్రి 10 గంటల వరకు స్వామి దర్శన సమయం ఉండడంతో అక్కడ నుంచి దర్శనం అనంతరం బస్టాండ్‌కు రాత్రి 10.30 గంటల వరకు చేరుకుంటున్నారు. దీంతో బస్టాండ్‌లో అర్ధరాత్రి వరకు ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. భువనగిరి బస్టాండ్ నుంచి ప్రయాణికులు హైదరాబాద్ వైపువెళ్లేందుకు వరంగల్, జనగాం, తొర్రూర్, యాదగిరిగుట్ట నుంచి వచ్చే బస్సులే ఆధారం. చీకటిపడితే చాలు హైదరాబాద్‌కు వెళ్లే బస్సులన్నీ భువనగిరి పట్టణంలోనికి రాకుండా బైపాస్ మీదుగా వెళ్తుండడంతో ప్రయాణికు లు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఆయా మార్గాల నుంచి వచ్చే బస్సులు అప్పటికే ప్రయాణికులతో కిక్కిరిసి ఉండడంతో భువనగిరి బస్టాండ్‌కు వచ్చినా ప్రయాణికులు బస్సుల్లో ఎక్కలేని పరిస్థితి ఉంటుంది. దీంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు గంటల తరబడి బస్సుల కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. బస్సులు వచ్చిన సమయంలో బస్సు ఎక్కేందుకు ప్రయాణికుల తోసుకుంటుండంతో వాగ్వాదం జరుగుతోంది. ఒక్కోసారి రద్దీ ఎ క్కువ ఉన్న సమయంలో తోపులాట జరుగుతోంది.

**ప్రైవేటు వాహనాల దోపిడీ..**

రాత్రి సమయంలో బస్టాండ్ నుంచి హైదరాబాద్‌కు సరిపడ బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునగా ప్రైవేటు వాహనదారులు దోపిడీ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులో ఉప్పల్ వరకు రూ. 60లు ఉంటే ప్రైవేటు వాహనదారులు రూ. 100లు వసూలు చేస్తున్నారు. అదనంగా సుమారు రూ. 40లు నుంచి రూ. 50ల వరకు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. బైపాస్ గుండా బస్సులు వెళ్లకుండా భువనగిరి బస్టాండ్‌కు వచ్చేలా ప్రణాళిక రూపొందిస్తే కష్టాలు తీరతాయని పలువురు వాపోతున్నారు. భువనగిరినుంచి హైదరాబాద్‌కు సాయంత్రం ప్రత్యేక బస్సులను నడపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**ఇబ్బందులు పడుతున్నాం**



బస్టాండ్‌లో రాత్రి సమయంలో బస్సుల కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నాం. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేవు. వరంగల్ వైపు నుంచి వస్తున్న బస్సులు ప్రయాణికులతో అక్కడి నుంచే కిక్కిరిసివస్తున్నాయి. దీంతో ఇక్కడ అప్పటికే ఉన్న ప్రయాణికులు బస్సులు ఎక్కలేని పరిస్థితి ఉంటుంది. దీంతో బస్సుల సరిపడ లేక సకాలంలో రాక ప్రతి రోజు హైదరాబాద్‌కు వెళ్లే సరికి అర్ధరాత్రవుతుంది.

– రాజేందర్, ప్రయాణికుడు

## కనులపండువగా కల్యాణ మహోత్సవం


భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

**తుర్కపల్లి:** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని వేదమంత్రోచరణలతో, మంగళ వాయిద్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య వైభవోపేతంగా నిర్వహించారు. యాదాద్రి దేవస్థానం నుంచి వంశపారం పర్య ధర్మకర్త నర్సింహ మూర్తి స్వామి వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వంశపారం పర్య పురోహితులు రమాకాంత్‌శర్మ, తాజా మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, చిన్ననర్సింహ రెడ్డి, కర్రె రాజుకుమార్, చిలువేరి రవి, ఉపేందర్, గణేశ్, మహేశ్, నరేందర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భిక్షపతి పాల్గొన్నారు.

**సీతారాముల కల్యాణం**

**అడ్డగూడూరు :** మండల కేంద్రంలోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో గురువారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొండపార నరసింహా చార్యులు, వెంకటాచార్యులు, పాలకుర్తి సీతారాంశర్మ,ఆలయ చైర్మన్ నారబోయిన వెంకటేశం , మాదవరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

**వేణుగోపాల స్వామి కల్యాణ వేడుక**

**గుండాల :** మండలంలోని సుద్దాల గ్రామంలో శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. అనంతారం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యామగాని సత్యనారాయణ, గ్రామస్తులు గడ్డమీది పాండరి, రచ్చ భారతి, ఎంపీడీవో ఎ.దేవిక, ప్రభాకర్‌తేజ మాజీ ఉప సర్పంచ్ బత్తిని రవి, మొగులాల్ తదితరులు పాల్గొన్నారు.


అడ్డగూడూరులో..


గుండాల : వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

## వైభవంగా ఎరుకల నాంచారమ్మ జాతర


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో ఎరుకల నాంచారమ్మ బోనాల జాతరను గురువారం కనులపండువగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం డప్పువాయిద్యాలు, కళాకారుల నృత్య ప్రదర్శనతో మహిళలు నెత్తిన బోనాలను ఎత్తుకొని వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. వేడుకల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల ఏర్పాట్లను తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కర్, ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఎంపీఓ మాజిద్ తదితరులు దగ్గరుండి పర్యవేక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ బందారపు సుమలత లక్ష్మణ్‌గౌడ్, మాజీ సర్పంచ్ అందెల హరీష్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్‌రెడ్డి, పాక మల్లేశ్, మర్రి నర్సింహారెడ్డి, భారత లవకుమార్, సామ మోహన్‌రెడ్డి, సతీష్‌చారి, రమేశ్, అడ్వకేట్ రాజేందర్‌రెడ్డి, కుతాడి సురేశ్, కుతాడి మహేశ్, భాస్కర్, యాదగిరి, మల్లేశ్, వెంకటేశ్, సాయి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాపై అసత్య ప్రచారం తగదు


రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

**భువనగిరి :** జిల్లా కేంద్ర ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాపై అసత్య ప్రచారం చేయడం తగదని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్ర ఆస్పత్రిని సందర్శించి ఈ నెల 22న రాత్రి విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్‌లో ఈదురు గాలల ప్రభావంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడం సహజమన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చింది కరెంట్ పోయిందని బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, డీసీహెచ్ఎస్ చిన్ననాయక్ పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు


మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


భువనగిరి : పండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

**భువనగిరి :** పట్టణ కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, ప్రమోద్‌కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


**వలిగొండ :** మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట తుమ్మల యుగందర్ రెడ్డి, శ్యామ్ గౌడ్, మాధవ రెడ్డి, వాసుదేవ రెడ్డి, రసూల్, రాములు పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్, బాలకృష్ణ, ప్రేమ్‌చందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వెంకటేశం , లక్ష్మయ్య, నర్సింహ, జగన్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంతో పాటు ఇంద్రపాలనగరం గ్రామంలో గురువారం కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూస బాలమణిబాలనర్సింహ, జినుకల ప్రభాకర్, జమీరొద్దిన్, మధుబాబు, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రం, మోటె రమేష్, సాల్వేరు లింగం, అబ్రహంకుమార్, నర్సిరెడ్డి, గణేష్, గర్దాసు సురేష్, వెంకటేశం పాల్గొన్నారు.

**మోత్కూరు :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పైళ్ల సోమిరెడ్డి, డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలి


భువనగిరిటౌన్ : ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

**భువనగిరిటౌన్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని పలు విద్యా సంస్థలలో పాటు భువనగిరి కోర్టులో, బ్యాంకుల్లో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, నాయకులు పోత్నక్ ప్రమోద్‌కుమార్, జహంగీర్, పిట్టల బాలరాజు, శ్రీకాంత్, సత్యనారాయణ ఉన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలో గురువారం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, యువజన అధ్యక్షుడు సీత సుధాకర్, చెన్నబత్తిని చిన్నయాదగిరి, నవీన్, వేముల నరేశ్, ధర్మేందర్, జినుకల జయసూర్య, గోలి నందు, భోగ భాను, సూరెపల్లి పాండు, భోగ గణేశ్ పాల్గొన్నారు.

**వలిగొండ :** మండలంలోని వెలువర్తి గ్రామంలో గురువరాం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఎడవల్లి సత్తమ్మ యాదగిరి, చీలుగూరి సత్తిరెడ్డి,కాసుల నవీన్, ఉక్కుర్తి స్వామి, పిట్టల గణేష్,బాడిద భిక్షపతి, కిషన్,బైరు సైదులు,చెవ్వ నాగరాజు, రాజు, ఎడవెల్లి నర్సింహ పాల్గొన్నారు.

**మోత్కూరు :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ మండలంలోని పాటిమట్ల, దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో గురువారం తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం పర్యవేక్షకుడు టి.రవితో కలిసి పట్టభద్రుల ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రాచకొండ బాలరాజు, మందుల సురేష్, రాయప్ప, అంతటి వెంకటయ్య, ఎడ్ల భగవంతు, పల్లెర్ల భాస్కర్ పలువురు నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల గుణగణాలు చూసి ఓటేయాలి


చౌటుప్పల్: మాట్లాడుతున్న షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


భువనగిరి : పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

**చౌటుప్పల్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప్ప ఎన్నికలో పోటీలో ఉన్న అభ్యర్థుల గుణగణాలు చూసి ఓటు వేయాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జి.వెంకటనారాయణగౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఒంటిద్దు పోకడలు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటే సరైనోడు కావాలన్నారు. ప్రభుత్వానికి వత్తాసు పలికే వ్యక్తులకు ఓటు వేస్తే ప్రయోజనం శూన్యమన్నారు. యువ నాయకుడైన బీఆర్ఎస్ అభ్యర్థి ఎనుగుల రాకేశ్ రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. శుక్రవారం మండల పరిధిలోని దామెర గ్రామంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్ నిర్వహించనున్న సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ.రామారావు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిలతోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డిలు హాజరవుతారన్నారు. సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు డిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేష్, బాలరాజు, మహేశ్వర్‌రెడ్డి, రమేష్, మహేష్, పరశురాం, శివ, గంజి విజయ్ పాల్గొన్నారు.

**ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి**

**రాజాపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉద్యోగులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధన్యత ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ సీహెచ్ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, సట్టు తిరుమలేష్, నవీన్, భగత్‌సింగ్, రెడ్డబోయి రాజు, కనకయ్య, ఎర్రగోకుల రాజు, గజ్జల రాజు పాల్గొన్నారు.

**ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి**

**భువనగిరి :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని గురువారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బ్యాంకులు, కళాశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలో పలు కళాశాలల్లో పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఇబ్రహీం, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, అమరేందర్, అమరేందర్, ఆంజనేయులు, కిష్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**వలిగొండ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రేణుకాఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, పల్సం రమేష్ , కొమురెల్లి సంజీవ రెడ్డి, సత్యనారాయణ, కొండూరు వెంకటేశం, ప్రభాకర్, శాంతి కుమార్, అఫ్రోజ్ , వెంకటరమణ, పోలేపాక భిక్షపతి, కాసుల మధుసూదన్ పాల్గొన్నారు.

**రామన్నపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు గురువారం సిరిపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, బొక్క మాధవరెడ్డి, బండ శ్రీనివాస్‌రెడ్డి, కోళ్ల స్వామి, ఆవుల నరేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం


మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం

**మోత్కూరు :** బీజేపీతోనే నిరుద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. గురువారం మోత్కూరులోని ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, కొణతం నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, వెంకన్న, చేకూరి మల్లేషం, మోహన్‌రెడ్డి, సజ్జనం మనోహర్, సతీష్, పసునూరి యాదగిరి, యాకేష్, ముత్తినేని తిరుమలేష్, కాంబోజు మహేందర్, వెంకన్న, అంజయ్య, ప్రకాష్, శ్రీను, దశరథ పాల్గొన్నారు.

**అడ్డగూడూరు:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు . గురువారం మండల కేంద్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాంచద్రయ్య వెంకన్న, సైదులు, సోమనర్సయ్య, సోమిరెడ్డి నర్సిరెడ్డి, ఇమ్మానియల్ నవీన్ పాల్గొన్నారు.

**హామీల అమలులో ప్రభుత్వం విఫలం**

**ఆలేరురూరల్ :** ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు, పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ పాదూరి కరుణ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్, దాసరి మల్లేషం , చిరిగె శ్రీనివాస్, బడుగు జహంగీర్ , కృష్ణ, వడ్డెమాన్ నరేందర్, కళ్లెం రాజు, రమేష్, మురళి, సదానందం, నంద గంగేష్, రాములు, సోమయ్య, భాస్కర్, సృజన్, సిద్దులు పాల్గొన్నారు.

**రాజాపేట :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జ్ పాదురి కరుణ, బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలువురు పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, అశోక్ గౌడ్, గవ్వల సిద్దేశ్వర్, భగవాన్‌రెడ్డి, రాజు, శ్రీనివాస్, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

**భువనగిరి రూరల్ :** మండలంలోని నందనం, సమత్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, అనాజిపురం గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చీరిక సురేష్‌రెడ్డి, నర్ల నర్సింగ్‌రావు మాటూరి అనీల్, ఆంజనేయులు, గొర్ల రాములు, గునుగుంట్ల నగేష్, వెంకటేశ్ చారి పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి గెలిపించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు గురువారం పట్టభద్రులను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, శ్రీధర్‌బాబు, బీజేపీ మున్సిపల్, గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతరామశర్మకి నివాళి

**మోత్కూరు :** సీపీఎం సీనియర్ నాయకుడు పెన్నా అనంతరామ శర్మ మృతికి సంతాపం తెలుపుతూ మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. కట్టంగూర్ మండలం దండంపల్లి గ్రామ సర్పంచ్‌గా రెండు దశాబ్దాలు ఆయన తన సేవలను అందించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, గంటపాక బుచ్చిరాములు, ముక్కాముల రాములు, ముక్కాముల యాదయ్య పాల్గొన్నారు.

## వసతి గృహ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేయాలి

**యాదగిరిగుట్ట:** వసతి గృహ సంక్షేమ సంఘం బలో పేతానికి కృషి చేయాలని ఆ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు లాల్‌సింగ్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని రెడ్డి భవన్‌లో గురువారం రాష్ట్ర ప్రభుత్వ గిరిజన శాఖ, వసతి గృహ సంక్షేమ శాఖ అధికారుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి గా బీ.రవీందర్ నాయక్, వైస్ ప్రెసిడెంట్‌గా తిరుపతయ్య, సెక్రటరీగా బి.శ్రీనివాసులు నియమించారు. కార్యక్రమంలో నరేందర్, బాలకృష్ణ, సుధాకర్, విజయ భారతి,రుక్మారెడ్డి, చిన్న నాయక్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు ప్రదానం

**మోత్కూరు :** మండలంలోని పాటిమట్ల గ్రామానికి మాతృదేవోభవ-పితృదేవోభవ సంస్థ పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్‌లో మహనీయులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు కురుమేటి నవీన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారి బాగా సందీప్, సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు చేతుల మీదుగా మోత్కూరుకు చెందిన ఎస్.ఎన్.చారి, వెలిమినేటి జహంగీర్, దబ్బేటి సోంబాబు, సూరోజు భాస్కరాచారి, చేతరాశి అంజయ్య, కోక భిక్షం, ముక్కాముల లింగమల్లు (కషి యూత్ కల్చరల్ అసోసియేషన్, డి.రేపాక)లకు మెమెంటోలు అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ రక్త దాత డాక్టర్ సంపత్‌కుమార్, వాసు (వన్స్‌మోర్ ఫేమ్). సంస్థ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక వృద్ధుడు మృతి


రామయ్య (ఫైల్)

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రానికి చెందిన శతాధిక వృద్ధుడు చేపూరి రామయ్య(102) గురువారం అనారోగ్యంతో మృ తి చెందాడు. ఆయన మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

## ప్రభుత్వాస్పత్రి ఎదుట ధర్నా

**చౌటుప్పల్ :** చౌటుప్పల్‌లోని ప్రభుత్వాస్పత్రి ఎదుట గురువారం స్టాఫ్‌నర్సులు, హౌస్ కీపింగ్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఆసుపత్రిలో ఎఫ్ఎన్ఓగా విధులు నిర్వహిస్తున్న సావిత్రి తమ విధులకు ఆటంకం కలిగిస్తుందని, మానసికంగా వేధిస్తుందని ఆరోపించారు. అధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్టాఫ్ నర్సులు, హౌస్ కీపింగ్ కా ర్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధుడి జయంతి

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని పంతంగి గ్రామంలో బుద్ధ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుద్ధుడి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బుద్ధుడి మార్గంలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల రాజు, వేముల శేఖర్, బోయ మల్లేష్, ఊదరి వెంకటేష్, మల్లికార్జున్, భాస్కర్, సుందర్, శ్రీనివాస్, లింగస్వామి, సుధాకర్, సునీత, మహేష్ పాల్గొన్నారు.